



# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 30-06-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 248 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆపదలో ఉన్న మహిళలను కాపాడే అస్త్రం 'దిశ యాప్'

### సీఎం జగన్ సమక్షంలో 'దిశ యాప్' లైవ్ డెమో

### తక్షణమే స్పందించి.. లొకేషన్‌కు చేరుకున్న భవానీపురం పోలీసులు



విజయవాడ: ప్రతి మహిళకు దిశ యాప్ అవసరమని, దిశ యాప్‌పై ఇంటి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. దిశ యాప్‌కు మహిళా పోలీసులు, వాలంటీర్లే అంబాసిడర్లు అని సీఎం జగన్ పేర్కొన్నారు. మంగళవారం 'దిశ' మొబైల్ యాప్ అవగాహన సదస్సులో భాగంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామానికి చేరుకున్న సీఎం జగన్.. మహిళా భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దిశ మొబైల్ యాప్‌ను విద్యార్థినులు, యువతులు, మహిళలు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన స్వయంగా వివరిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. దిశ యాప్‌పై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలిని, ప్రతి మహిళతో దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించాలని సీఎం జగన్ అన్నారు.

దిశ యాప్‌కు మహిళా పోలీసులు, వాలంటీర్లే అంబాసిడర్లు అని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఘటన కలిచివేసిందని సీఎం వైఎస్ జగన్ అన్నారు. యువతులు, మహిళల భద్రత కోసం దిశ యాప్ రూపొందించామని, ఇప్పటికే దిశ యాప్ నాలుగు అవార్డులు సొంతం చేసుకుందని గుర్తుచేశారు. ఇప్పటికే 17 లక్షల మంది దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని, స్మార్ట్ ఫోన్ ఉండే ప్రతి మహిళ వద్ద దిశ యాప్ ఉండాలని సీఎం జగన్ చెప్పారు. ఫోన్‌లో దిశ యాప్ ఉంటే ఒక అన్న తోడుగా ఉన్నట్టే, ఆపదలో ఉన్న మహిళలను తరువాయి 2లో..



## భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కు ఘనంగా వీడ్కోలు





విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లాలలో 4 రోజుల పర్యటన ముగించుకుని భారత ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు మంగళవారం ఉదయము గం. 9.20ని. లకు ప్రత్యేక విమానములో బయలుదేరారు. వారికి విమానాశ్రయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన వారిలో పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఛైర్మన్ రామమోహన్ రావు, నగర పోలీసు కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

విశాఖపట్నం : ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు విశాఖపట్నంలో పర్యటన ముగించుకుని భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పోర్టు అతిథి గృహం నుండి మంగళవారం విశాఖపట్నం విమానాశ్రయానికి బయలుదేరారు. పోర్టు అతిథి గృహం వద్ద ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆయన వెంట రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, విశాఖపట్నం పోర్టు ఛైర్మన్ రామ్మోహనరావు, నగర పోలీసు కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, డిసిపి ఐశ్వర్య రస్తోగి, ఉప కలెక్టర్లు సిహెచ్ రంగయ్య, పద్మలత, ఆర్డీవో పెంచల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఖర్చు చేసే ప్రతి రూపాయి పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై మంత్రి కురసాల కన్నబాబు సమీక్ష



అమరావతి: కేంద్ర ప్రాయోజిత పథకాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖల సిబ్బంది, ఉన్నతాధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయంపై మంత్రి పలు సూచనలు చేశారు. ఖర్చు చేసే ప్రతి రూపాయి పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని కన్నబాబు పేర్కొన్నారు. రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన, జాతీయ ఆహార భద్రతా మిషన్(ఆర్‌కేవీవై), జాతీయ వ్యవసాయ స్వావలంబన(ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం), ప్రధాన మంత్రి క్రిషి సంచాయి యోజన పథకాల(ఎన్‌ఎంఎస్‌ఏ) అమలు తీరుపై అధికారులతో మంత్రి సుదీర్ఘ చర్చ జరిపారు. రైతాంగానికి మేలు చేసే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాల వారిగా కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, ఇతర అంశాలను మంత్రికి అధికారులు వివరించారు. గ్రామాల్లో రైతులకు రసాయనాలు, పురుగు మందుల వినియోగం తగ్గించేలా అవగాహనా పెంచాలని మంత్రి అన్నారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, వ్యవసాయ, ఉద్యాన వన విశ్వ విద్యాలయాలతో సమన్వయం చేసుకొని తరువాయి 2లో..

## రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థలో సమూల మార్పులు

**మంత్రి ఆదిమూలపు సురేష్**



గుంటూరు: విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం ఆయన క్రోసూరు మండలం విప్పర్లలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నంబూరు శంకర్రావు, అంబటి రాంబాబు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, కలెక్టర్ వివేక్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ తరువాయి 2లో..

## నవంబర్ 14న ప్రపంచకప్ ఫైనల్

### యూఏఈ, ఒమన్ వేదికలుగా ఐసీసీ ప్రకటన



వార్త 8లో..

## దీక్షలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు



అమరావతి: చంద్రబాబు రోజురోజుకు దిగజారిపోతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు దొంగ దీక్షలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కరోనా పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని.. చంద్రబాబు, లోకేష్ మాత్రం జూమ్‌లో కాలక్షేపం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కరోనా నివారణ చర్యల్లో ఏపీ ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఐసీఎంఆర్ ప్రొటోకాల్స్ తెలియకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 'సీఎం జగన్‌పై బురద జల్లేందుకే చంద్రబాబు కుట్రలు' అంటూ మంత్రి ఆళ్ల నాని నిప్పులు చెరిగారు.






## ఏపీలో కొత్తగా 3,620 కరోనా కేసులు




అమరావతి: గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 91,231 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 3,620 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 41 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12,671కు చేరింది. గడిచిన 24 గంటల్లో 5,757 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 18 లక్షల 32వేల 971 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 40,074 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,18,95,922 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## బీసీలు బలమైన నాయకులుగా ఎదగాలి

### బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లతో సజ్జల వర్చువల్ మీటింగ్



తాడేపల్లి: బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లతో ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వర్చువల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలను సమాజానికి వెన్నెముక కులాలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం జగన్ సంకల్పం అని అన్నారు. నూతన బీసీ నాయకత్వం కోసమే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు కులాల సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ బలమైన నాయకులుగా ఎదగాలని ఆయన కోరారు. ఇక మంత్రి వేణు మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారని కొనియాడారు. ఈనెల 30న బీసీ కార్పొరేషన్ కార్యాలయాలను ప్రారంభిస్తామని మంత్రి వేణు అన్నారు. మంత్రి కృష్ణదాస్ మాట్లాడుతూ.. "సీఎం జగన్ బీసీలకు గౌరవం కల్పించారు. బీసీకి చెందిన నన్ను డిప్యూటీ సీఎం చేయడమే నిదర్శనం" అని అన్నారు.

# 7వ తేదీ లోగా కాపు నేస్తం దరఖాస్తులు

శ్రీకాకుళం : కాపు నేస్తం పథకానికి జూలై 7వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనను జారీ చేస్తూ అర్హులైన ఓసి-కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు చెందిన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలు అర్హులని వివరించారు.

జూన్ 24వ తేదీ నాటికి 45-60 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అర్హులైన వ్యక్తులు వాలంటీర్ ను సంప్రదించి సంబంధిత సచివాలయంలో జూలై 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన సూచించారు. దరఖాస్తు చేస్తున్న అర్హులైన అభ్యర్థులు విధిగా ఆధార్ ప్రామాణీకరణ (EKYC) చేసుకొని ఉండాలని ఆయన స్పష్టం చేసారు. కాపు నేస్తం పథకం క్రింద అర్హులైన మహిళా లబ్దిదారులకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 2020-21 సంవత్సరంలో ప్రారంభించబడిన ఈ పథకం క్రింద మొదటి సంవత్సరం 2020-21 సం.లో శ్రీకాకుళం జిల్లాలో 5786 మంది లబ్దిదారులకు రూ.8.68 కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. 2021-22 సం.నకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలు ఉన్న లబ్దిదారులకు జూలై 24వ తేదీన ముఖ్య మంత్రి చేతుల మీదుగా ఆర్థిక సహాయం ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

## బద్వేల్ ఘటనను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లిన వాసిరెడ్డి పద్మ



విజయవాడ: గొల్లపూడిలో మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్వర్యం లో దిశ మొబైల్ యాప్ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేల్‌లో ఇటీవల ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన శిరీష ఘటనను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శిరీష కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులకు సీఎం ఆదేశించినట్లు ఆమె మీడియాకు వెల్లడించారు. ఇటీవల ప్రేమోన్మాది చేతిలో శిరీష హత్యకు గురైన విషయం తెలిసిందే..

మొదటి పేజీ తరువాయి

## రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థలో సమూల మార్పులు : మంత్రి ఆదిమూలపు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న ఆలోచనతో ముందుకెళ్తున్నారన్నారు. విద్యారంగంపై ఎక్కువ నిధులు ఖర్చు పెట్టిన ప్రభుత్వం దేశంలోనే లేదని.. విద్యావ్యవస్థలో నాడు-నేడు కింద రూ.11 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న నాడు-నేడు పనుల్ని తెలంగాణ అధికారులు కూడా వచ్చి పరిశీలించారని, 'నాడు-నేడు'ను తెలంగాణలో కూడా అమలు చేయడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

## ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

క్రిషి వికాస్ యోజన, జాతీయ ఆహార భద్రతా మిషన్(ఆర్‌కేవీవై), జాతీయ వ్యవసాయ స్వావలంబన(ఎన్‌ఎఫ్ఎస్ఎం), ప్రధాన మంత్రి క్రిషి సంచాయి యోజన పథకాల(ఎన్ఎంఎస్ఏ) అమలు తీరుపై అధికారులతో మంత్రి సుదీర్ఘ చర్చ జరిపారు. రైతాంగానికి మేలు చేసే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాల వారిగా కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, ఇతర అంశాలను మంత్రికి అధికారులు వివరించారు.గ్రామాల్లో రైతులకు రసాయనాలు, పురుగు మందుల వినియోగం తగ్గించేలా అవగాహనా పెంచాలని మంత్రి అన్నారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు, వ్యవసాయ, ఉద్యాన వన విశ్వ విద్యాలయాలతో సమన్వయం చేసుకొని రైతాంగానికి శాస్త్రీయ వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కన్నబాబు సూచించారు. ఈ సమీక్షలో వ్యవసాయ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి పూనమ్ మాల కొండయ్య, అగ్రికల్చర్ కమిషనర్ అరుణ్ కుమార్, హార్టికల్చర్ కమిషనర్ శ్రీధర్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఎండి శేఖర్ బాబు, ఫుడ్ ప్రెసెసింగ్ సీఈవో శ్రీధర్ రెడ్డి, ఏపీఎంఐపీ పీడీ హరినాథ రెడ్డి పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళలను కాపాడే అస్త్రం దిశ యాప్

కాపాడే అస్త్రం దిశ యాప్ అని తెలిపారు. పోలీసులు మనకు మంచి చేసే ఆప్తులు, మహిళల భద్రత, రక్షణపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని సీఎం జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 18 దిశ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసి, దిశ చట్టం కూడా చేశామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. దిశ కేసుల కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం చేపట్టామని, దిశ కేసుల విచారణ కోసం త్వరలోనే ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు మాట్లాడుతూ.. నేరం జరగడానికి ముందే దాన్ని నియంత్రించాలనుకోవడం గొప్ప చర్య అని, సీఎం జగన్ నిర్ణయాలతో మహిళలకు నిజమైన స్వేచ్ఛ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు సీఎం జగన్ లాంటి గొప్ప ముఖ్యమంత్రిని తాము చూడలేదని వాలంటీర్లు చెప్పారు. సీఎం జగన్ సమక్షంలోనే వాలంటీర్లు దిశా యాప్ లైవ్ డెమో చేసి చూపించారు. యాప్ నుంచి మెసేజ్ వెళ్లిన వెంటనే భవానీపురం పోలీసులు స్పందించి.. నిమిషాల్లోనే లొకేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు సీఎం జగన్ నిర్ణయాలతో మహిళలకు నిజమైన స్వేచ్ఛ వచ్చింది అన్నారు. జగనన్న లాంటి ముఖ్యమంత్రిని తాము ఎక్కడా చూడలేదని తెలిపారు. నేరం జరగడానికి ముందే దాన్ని నియంత్రించడం గొప్ప చర్య అన్నారు వాలంటీర్లు. ఇక ఇప్పటికే 17 లక్షల మంది దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని, స్మార్ట్ ఫోన్ ఉండే ప్రతి మహిళ వద్ద దిశ యాప్ ఉండాలని సీఎం జగన్ చెప్పారు. ఫోన్‌లో దిశ యాప్ ఉంటే ఒక అన్న తోడుగా ఉన్నట్టే, ఆపదలో ఉన్న మహిళలను కాపాడే అస్త్రం దిశ యాప్ అని తెలిపారు. పోలీసులు మనకు మంచి చేసే ఆప్తులు, మహిళల భద్రత, రక్షణపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని సీఎం జగన్ పేర్కొన్నారు.

# మెగా గృహ నిర్మాణాలకు సిద్ధం కావాలి



శ్రీకాకుళం : జిల్లాలో జూలై 1, 3,4 తేదీల్లో జరిగే మెగా గృహ నిర్మాణాల శంఖుస్థాపనకు సిద్ధం కావాలని మండల అధికారులను గృహ నిర్మాణం జాయింట్ కలెక్టర్ హిమాంశు కౌశిక్ పిలుపునిచ్చారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో మెగా హౌసింగ్ డ్రైవ్ పై వీడియో కాన్ఫరెన్సును నిర్వహించారు. నిర్ధేశించిన మూడు రోజుల్లో అత్యధిక సంఖ్యలో శంఖుస్థాపన కార్యక్రమాలు చేపట్టి గృహ నిర్మాణాలు ప్రారంభించాలని ఆదేశించారు. కొద్ది రోజుల్లో ఆషాడమాసం వస్తుందని ఆ నెలలో నిర్మాణాలు ప్రారంభించుటకు ముందుకు రావడంలో సంశయం ప్రదర్శించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. నెల రోజుల పాటు పనులు ప్రారంభం కాకపోవడం వలన జిల్లా ప్రగతి బాగా తగ్గుతుందని, పేదల ఇళ్ళ నిర్మాణం వెనుకబడిపోతుందని ఆయన చెప్పారు. త్వరగా గృహ నిర్మాణాలు ప్రారంభించడం వలన నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతాయని కొత్త ఇంట్లో గృహ ప్రవేశం చేయవచ్చని ఆయన సూచించారు. జిల్లాలో దాదాపు 51 వేల మంది సొంత ఇళ్ళ పట్టాలు కలిగిన వారు ఉన్నారని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు సామగ్రిని అందజేయడంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జెసి అన్నారు. జిల్లాలో ప్రతి లే అవుట్ లో ఇళ్ళ నిర్మాణాలకు సమస్య తలెత్తకుండా నీటి సౌకర్యం కల్పించాలని ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. బోర్లు లేనప్పుడు కనీసం రవాణా ద్వారా నీటి సరఫరాను కల్పించాలని ఆయన స్పష్టం చేసారు. బుధ వారం నాటికి ఇంజనీరింగు సహాయకులు మార్కింగు చేయాలని, ఎక్కువ మంది మేస్త్రీలను సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు. మూడు రోజులు లబ్దిదారులను తమ స్థలాల వద్దుకు తీసుకు వచ్చే బాధ్యతను వాలంటీర్లకు ప్రభుత్వం అప్పగించిందని, వాలంటీర్ల యాప్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. శంఖుస్థాపన చేసిన ఫోటో, జియో ట్యాగింగు చేసిన ఫోటోలను యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆయన సూచించారు. మండలాల్లో ఇళ్ళ నిర్మాణ పనులు త్వరితగతిన జరిగే బాధ్యత మండల ప్రత్యేక అధికారులదేనని ఆయన స్పష్టం చేసారు. మండల స్థాయి అధికారుల భాగస్వామ్యంతో ప్రత్యేక అధికారులు ప్రగతి పథంలో నడిపించాలని హిమాంశు పేర్కొన్నారు. ఇళ్ల శంఖు స్థాపన కార్యక్రమం వేగవంతంగా జరుగుటకు అన్ని స్థాయిల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో లబ్దిదారులు నిర్మాణాలకు త్వరగా ముందుకు వచ్చి పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో 14 పెద్ద లే అవుట్ లకు ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ టి.వేణుగోపాల్, ఇపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీరు ఎల్.మహేంద్రనాథ్, మండల ప్రత్యేక అధికారులు - జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మిపతి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, బి.సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, ఎస్.డి.సి పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# దిశా యాప్ ఉంటే మహిళలకు పూర్తి రక్షణ

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి**



మాధవధార : దిశా యాప్ ఉంటే మహిళలకు పూర్తి రక్షణ ఉన్నట్లేనని వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి అన్నారు. మంగళవారం విశాఖ ఉత్తరనియోజకవర్గం మాధవధారలో ఆమె మహిళలకు దిశా యాప్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ దిశా యాప్ ను ప్రతీ మహిళా డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళల రక్షణ కోసం ఎంతగానో అలోచించి మేధావులు,అనుభవజ్ఞుల సలహాలతో ఈ యాప్ రూపకల్పనకు ఆదేశించారన్నారు. దిశా యాప్ ఇప్పటికే దేశవ్యాప్తంగా నాలుగు అవార్డులు సాధించిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాప్ కు ఎంతో ఆదరణ లభించిందని రమణికుమారి తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు పదిహేడు లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపారు.స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీ మహిళా,యువత దిశా యాప్ తప్పనిసరిగా డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. అనుకోని ఆపద ఎదురైనప్పుడు యాప్ లోని ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కితే నిముషాల్లో పోలీసులు ఆ ప్రాంతానికి చేసుకుంటారని తెలిపారు.యాప్ ద్వారా బాధితులు ఉన్న లొకేషన్ వివరాలు నేరుగా కంట్రోల్ రూమ్,పోలీస్ స్టేషన్ లకు చేరే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు జగన్ మోహన్ రెడ్డి పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం స్థానిక మహిళలు, విద్యార్థినులతో రమణికుమారి యాప్ ను డౌన్ లోడ్ చేయించారు.ఈ కార్యక్రమంలో మెట్ట దమయంతి గారు ,వసూపల్లి మసేనమ్మ, విద్యార్థులు, మహిళలు పాలుగొన్నారు..

## గీతం దూర విద్యాకేంద్రం డైరక్టర్‌గా చంద్రశేఖర్



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఏర్పాటైన సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (సిడిఎల్) డైరక్టర్‌గా ప్రొఫెసర్ ఎమ్.వి.ఎస్ చంద్రశేఖరరావు నియమితిలయ్యారు. అణుభౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రావు 1991 నుంచి 1999 వరకు యుజిసి శాస్త్రవేత్తగా అణుభౌతిక శాస్త్రంలో బార్క్ వంటి ప్రఖ్యాత సంస్థలలో పరిశోధనలు జరిపారు. ప్రొఫెసర్ చంద్రశేఖరరావు పరిశోధన పత్రాలు 10 జాతీయ 23 అంతార్జాతీయ జర్నల్స్‌లో ప్రచరితం అయ్యాయి. భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పలు కార్పోరేట్ సంస్థలలో పని చేయడంతో పాటు వివిధ ప్రాంతాలలో జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కృషిచేశారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేయడంతో పాటు 2010 సంవత్సరం నుంచి గీతం దూర విద్యా కేంద్రం డిప్యూటీ డైరక్టర్‌గా, అడ్మిషన్ల విభాగం డైరక్టర్‌గా దూర విద్యా వ్యాప్తికి కృషి చేశారు. మంగళవారం సిడిఎల్ డైరక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ చంద్ర శేఖరరావు విద్యార్థులు ఇంటి వద్ద నుంచి సమర్థంగా కోర్సులు అధ్యయనం చేయడానికి మరింత కృషిచేయనున్నట్లు తెలిపారు. గీతం దూర విద్యా కేంద్రం ద్వారా ఆన్ లైన్‌లో బ్యాచలర్ ఆఫ్ బిజినస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ) కోర్సుతో పాటు ఎమ్.ఎ ఇంగ్లీషు, ఎమ్.ఎ ఎకనమిక్స్, ఎమ్.ఎ పొలిటిక్స్, ఎమ్.ఎ.పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎమ్.కామ్ కోర్సుల నిర్వహణకు యునివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్తగా అనుమతులు మంజూరు చేసిందని వెల్లడించారు.

## ఏపీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ సమన్లు




దిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీ హోంశాఖ కార్యదర్శి, డీజీపీలకు సమన్లు జారీ చేసింది. నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు అరెస్టుపై నివేదిక పంపాలని గతంలో ఏపీ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. నోటీసులకు స్పందించకపోడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ.. నివేదిక పంపించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించింది. తాజాగా కండిషనల్ సమన్లు జారీ చేసింది. ఆగస్టు 9లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. గడువులోగా నివేదించకపోతే ఆగస్టు 16న వ్యక్తిగతంగా హాజరు కావాల్సి వస్తుందని హెచ్చరించింది. రఘురామ అరెస్టు తీరుపై ఆయన తనయుడు భరత్ గతంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించారు. సీఐడీ అధికారులు అరెస్టు చేసిన తీరు, తదనంతర పరిణామాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ స్పందిస్తూ.. ఏపీ డీజీపీ, హోంశాఖ ముఖ్య కార్యదర్శిలకు నోటీసులు పంపింది. కస్టడీలో రఘురామపై పోలీసుల దాడి విషయంలోనూ అంతర్గత విచారణకు ఆదేశించింది. జూన్ 7లోగా నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. ఇప్పటివరకు నివేదిక సమర్పించకపోవడంతో తాజాగా కండిషనల్ సమన్లు జారీ చేసింది.




**రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు Dsc కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులరైజేషన్ కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ అధికారుల కమిటీ సంవత్సరం కావస్తున్న సందర్భంగా రేపు జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మా యొక్క సమస్య పై ముఖ్యమంత్రి y.s. జగన్మోహన్ రెడ్డి స్పందించాలని ని 30 వ రోజు నిరసన కార్యక్రమం లో భాగంగా శ్రీ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ మా యొక్క ఆవేదనను తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పారామెడికల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.**
**విశాఖపట్నం జిల్లా మెడికల్ & హెల్త్JAC**

# సెకండ్ వేవ్ ఇంకా ముగిసిపోలేదు..!

## అప్రమత్తంగా ఉండాలన్న కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్



దిల్లీ: దేశంలో కరోనా వైరస్ ఉద్ధృతి కాస్త అదుపులోకి రావడంతో పలు రాష్ట్రాలు కొవిడ్ ఆంక్షలను సడలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కరోనా వైరస్ సెకండ్ వేవ్ ముప్పు ఇంకా ముగిసిపోలేదని కేంద్ర ఆరోగ్యశాఖ మరోసారి అప్రమత్తం చేసింది. కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టినప్పటికీ కొవిడ్ నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేసింది. 'కరోనా సెకండ్ వేవ్ ఇంకా ముగిసిపోలేదు. కేసుల సంఖ్య గణనీయంగా తగ్గినప్పటికీ.. ఎలాంటి పరిస్థితుల్లోనూ విశ్రమించకూడదు. కరోనాపై ఒకటిన్నరేళ్లుగా మనకున్న అనుభవం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ సమయంలో మనం మరింత అప్రమత్తంగా ఉండాలి' అని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ పేర్కొన్నారు. కొవిడ్ విజృంభణపై దిల్లీ ఎల్‌జీ అనిల్ బైజల్, ఆరోగ్యశాఖమంత్రి సత్యేంద్ర జైన్‌లతో ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడారు. అదృష్టవశాత్తు ఆరు నెలలుగా వ్యాక్సిన్ కూడా అందుబాటులో ఉందని.. ఈ సమయంలో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల త్వరలోనే మహమ్మారిమీద విజయం సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక దేశంలో రోజువారీ కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతున్నాయి. గడిచిన 24గంటల్లో 37వేల పాజిటివ్ కేసులు నమోదుకాగా మరో 907 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటివరకు 3కోట్ల 3లక్షల మందిలో వైరస్ బయటపడగా.. వీరిలో 3లక్షల 97వేల మంది మృత్యువాతపడ్డారు. మరోవైపు వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. నిత్యం 50లక్షలకుపైగా డోసులను పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు దేశంలో 33కోట్ల వ్యాక్సిన్ డోసులను అందించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

## మాజీమంత్రి బండారు స్వగ్రహంలో సాధనదీక్ష కార్యక్రమం



పరవాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాధన దీక్ష లో భాగంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో వెన్నెల పాలెం వారి స్వగృహంలో దీక్ష చేపట్టారు. అనంతరము బండారు మాట్లడుతూ కరోనా బారిన పడిన ప్రతి తెల్లరేషన్ కార్డుకు పదివేలు రూపాయాలు,కరోనాతో మరిణించిన వ్యక్తికుటుంబానికి పదిలక్షలు రూపాయాలు అక్సిజన్ అందక మరణించిన వ్యక్తికి 25లక్షలురూపాయాలు అందించాలి అని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు పైలా జగన్నాధ రావు, మాజీ ఎంపీపీ మాస వరపు అప్పలనాయుడు ,జడ్పిటిసి అభ్యర్థి సన్యాసి అప్పారావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బండా సన్నీ దేవుడు తథితర్లు పాల్గొన్నారు. సాధన ధీక్ష కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతుశ్రీనువాసురావు పాల్గొన్నారు.

## కరోనా తో మృతి చెందిన బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



సబ్బవరం : మండలం లోని అమృతపురం గ్రామం బిసి కాలనీలో నివాసముంటున్న వడిసెల శ్రీను ఇటీవల కరోనా మహమ్మారి బారిన పడి మరణించారు. దీనివలన ఈ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి ఆదరణ లేక ఉన్న పరిస్థితుల్లో స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు సుమారుగా ఇరవై ఎనిమిది రకాల వస్తు సామగ్రిని అమృత పురం సర్పంచ్ బయల పూడి రామారావు మరియు సింగంపల్లి శ్రీనివాస రావు ఎంపిటిసి వారి చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాలకు గాను సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందించదగిన వని ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు పెందుర్తి నియోజక వర్గం లో కరోనా వ్యాధి తో మరణించిన పేద కుటుంబ బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని మదర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వి.సత్య గంగరాజు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమృత పురం గ్రామ వార్డు మెంబర్లు పి. సన్యాసి రాజు, వి. వెంకటరమణ, ఎస్. ఎరుకు నాయుడు, సి హెచ్. సూర్యనారాయణ, మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి, విల్లూరి తిరుమల దేవి ఆధ్వర్యంలో

## కరోనా వలన ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి



విశాఖపట్నం : జివియంసి 33 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి, విల్లూరి తిరుమల దేవి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కరోనా వలన ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని బుధవారం మన గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన సాధన దీక్షకు మద్దతుగా ప్లే కార్డులు పట్టుకొని నిరసన తెలియజేయ డమైనది. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ 1.కోవిడ్ తో మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిహారం అందించాలి. 2.ఆక్సిజన్ కొరతతో మరణించిన మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఇవ్వాలి. 3.తెల్లరేషన్ కార్డ్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలి. 4.కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన ప్రవేట్ టీచర్లకు, కార్మికులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలు,గుదేశం నాయకులు శ్రీను, కార్తీక్, ఆనంద్, శ్యామల, మాధవి, సల్మా, లక్ష్మి, దుర్గ, వార్డ్ మెయిల్ లో అత్యధిక శాతం లో పాల్గొన్నారు.

## జోరుగా... ఆన్‌లైన్ రమ్మీ

### - బానిసవుతున్న యువత

### - రమ్మీతో జీవితాలే మారిపోతున్నాయి



అచ్యుతాపురం : యువత కష్టపడకుండ అడ్డదారిలో అక్రమంగా డబ్బు సంపాదించాలన్న ఆశతో ఆన్ లైన్ రమ్మీ పేకాటకు బానిసవుతున్నారు . ఆన్ లైన్ రమ్మీలో పడినవారు బయటపడాలంటే కష్టంగా మారి రోడ్డున పడుతున్నారు. మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఆన్ లైన్ రమ్మీ పేకాటకు యువత బానిసవుతున్నారు. ఆన్ లైన్ రమ్మీ పిచ్చి ఉన్నవారిలో కష్టపడకుండ డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో యువత పెడదోవ పడుతుంది. ఆన్ లైన్ రమ్మీ పేకాటలో కొంతమందికి డబ్బులు వచ్చాయని తెలుసుకుని యువత ఒకరిని చూసి ఒకరు ఈ ఆటకు ఆకర్షితులవుతూ లక్షలు పోగొట్టుకొని తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటూ వీధిన పడుతున్నారు. రమ్మీ పేకాట ద్వారా కొంతమందికి పెద్ద మొత్తంలో డబ్బులు వచ్చినట్లు సమాచారం. దింతో యువత ఖరీదైన సెల్ ఫోన్లు కొనుగోలు చేస్తూ ఒకొక్కరు 2 నుంచి 3 సెల్ ఫోన్ల తో రమ్మీ ఆడు తున్నట్లు,మరి కొంతమంది గ్రూపులుగా ఆడుతున్నట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో గెలిచినవారు కొంతమంది తమ అవసరాలు తీర్చు కుంటున్నారని, మరికొంత మంది వ్యసనాలకు అలవాటు పడి విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రారం భంలో డబ్బులు రావడంతో అదేపనిగా ఆడుతూ చివరకు డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాల వుతున్నారు. గ్రామం శివారులలో ఈ ఆన్ లైన్ రమ్మీ ఆడుతున్నారని, కొందరు ఇంటిలోనే, మరి కొందరు రూంలు అద్దెకు తీసుకొని ఆడుతున్నట్లు పలువురు అనుకుంటున్నారు.

ఈ ఆటలో డబ్బులు వస్తు న్నాయని తెలిసికొని రోజు రోజుకు ఆడుతున్నవారి సంఖ్య పెరుగుతుంది. డబ్బులు పోయినవారు చెప్పు కోలేక లోలోన కుమిలి పోతున్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి దేవాలయంలో వచ్చే నెల1 నుండి కోవిడ్-19 నిబంధనలకు లోబడి దర్శనాలకు అనుమతి



విశాఖపట్నం : ప్రతి మంగళవారం నిర్వహించు స్వర్ణపుష్పార్చన మంగళవారం ఉదయం ఏడు గంటలకు నిర్వహించ డమైనది. రాష్ట్ర ప్రభుత్వం వారి కోవిడ్-19 కర్ఫ్యూ సడలింపు నిబంధనలను అనుసరించి మరియు కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు విశాఖపట్నం బురుజుపేట లో వేంచేసి యున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానము నందు భక్తులకు తేదీ 1-7-2021 నుండి ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కోవిడ్-19 నిబంధనలకు లోబడి దర్శనములుకు మరియు త్రికాల అర్చనలు కు దేవస్థానంలో జరుగు ఇతర పూజలకు అనుమతించబడును.

## ఆస్థి విలువ పై ఆస్థిపన్ను పెంపు రద్దు చేయాలి




విశాఖపట్నం : వార్వా నివాస్ సంయుక్తంగా బుధవారం జివిఎమ్సి ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజ శర్మ ప్రసంగిస్తూ ఆస్తి పన్ను పెంచడం కొత్త కాదు. కానీ ఈసారి పన్ను విధించే పద్ధతి మార్చింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రజలపై విధించే పన్నుల మార్పులను ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాతే ప్రజాభిప్రాయం కోసం ముసాయిదా నోటిఫికేషన్ ఇవ్వాలని చట్టం నిర్దేశిస్తూ ఉంది. కానీ కౌన్సిల్ను నిర్లక్ష్యం చేసి రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్ చేత నోటిఫికేషన్ జారీ చేయించింది. ఇది చెల్లదు అని అన్నారు. ఆస్తి పన్ను పద్ధతి మార్పుని సిటీలో కాలనీ వాసులు, అపార్ట్మెంట్ వాసులు, ఐటి పరిశ్రమతో సహా అన్ని పరిశ్రమల్లో పని చేసే ఉద్యోగులు, కార్మికులు, పింఛను దారులు, చిన్న మధ్య తరగతి వ్యాపారస్థులు, మేధా వులు అందరూ వ్యతిరేకి స్తున్నారు. కనీసం ఒక్క సెక్షన్ ప్రజలు కూడా దీనికి మద్దతు ఇవ్వడం లేదు. మరి, ప్రజాస్వామ్య దేశం లో ఏ ఒక్క సెక్షన్ ప్రజలూ మద్దతు ఇవ్వని పన్ను మార్పు లను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది? ఇది ప్రజా స్వామ్యమా అని వార్వా ప్రధాన కార్యదర్శి బిబి గణేష్ అన్నారు. కోవిడ్ కష్టాల్లో ప్రజలకు తెలంగాణా వంటి రాష్ట్రాల లాగా రాయితీ లివ్వాలి. కానీ ఇంటి పన్నులుభారీగా పెంచడం చాలా అన్యాయం. కోవిడ్ కర్ఫ్యూ సమయంలో జివియంసి కార్యాలయంలో అభ్యంతరా లను సమర్పించాలని ఆదేశాలివ్వడం అన్యాయం అని పి. నారాయణ మూర్తి, నివాస్ ప్రధాన కార్యదర్శి అన్నారు. జూన్ 3వ తేదీన జివియంసి కమిషనర్ జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని ధర్నాలో పాల్గొన్నసభ్యులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి వార్వా అధ్యక్షుడు ఎన్.ప్రకాష్‌రావు అధ్యక్షత వహించారు. ఉ కార్యక్రమంలో టి.కామేశ్వరరావు, కుమార్ మంగళం, కుమారి, సాగర్, చలపతి, క్రిష్ణ, కె.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో టీడీపీ నాయకుల సాధన దీక్ష

### - కరోనాలో నష్ట పోయిన వారిని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని డిమాండ్




చోడవరంలో సాధన దీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు

చోడవరం : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు చోడవరంలో టిడిపి నాయకులు సాధన దీక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. చోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులతో కలిసి స్థానిక టిడిపి కార్యాలయం వద్ద సాధన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఇటీవల కరోనాతో చనిపోయిన కుటుంబాలకు 10 లక్షలు ఇవ్వాలని, అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు, చిరు వ్యాపారులు, ప్రైవేటు టీచర్లు, ఉపాధి కోల్పోయిన వారు, నిర్మాణ రంగ కార్మికులు ఆయా రంగాల్లో ఉపాధి లేక నష్టపోయిన వారికి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున ఆర్థిక సాయం ప్రభుత్వ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ మల్లు నాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, చోడవరం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, బుచ్చయ్య పేట మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, రావికమతం మండల పార్టీ అధ్యక్షులు రాజా నా కొండ నాయుడు, ముడుసు గోవింద, సంతోష్, చిన్న, శ్రీను, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులకు ఆర్థిక సహాయం అందించాలి



అరకులోయ : మండలం కేంద్రంలో మంగళవారం తెదేపా నాయకులు ప్రతి తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిం చాలని నినాదాలతో ధర్నా చేశారు ప్రతి ఒక్క కార్డుదారులకు పదివేలు చొప్పున టైం పంపిణీ చేయాలని ఈ సందర్భంగా

పెద్దల బుడ్డు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టాలి. దాసుబాబు. కరోనా కాలంలో భాగంగా ఇబ్బంది పడుతున్నా తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఆర్థిక సాయం తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు శెట్టి బాబురావు.పార్టీ నాయకులు వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్న ఇండియన్ బ్యాంక్



విశాఖపట్నం : ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, విశాఖపట్నం అంతర్జాతీయ యమ్ యస్ నమ్ఇ (సూక్ష్మ, లఘు మరియు మధ్య ఔత్సాహిక పారిశ్రామికవేత్తల) దినోత్సవం సందర్భంగా నాలుగు జిల్లాలో ఉన్న 76 బ్రాంచీల వద్ద 'లోన్ మేళా' నిర్వహించారు. జోనల్ మేనేజర్ సిహెచ్. వెంకట రమణారావు అనేక యమ్ యస్యమ్ ఇ ఖాతాదారులకు మంజూరు టికెట్సను జారీచేసినారు. డిప్యూటీ జోనల్ మేనేజర్ సందీప్ పట్నాయక్ మరియు బ్రాంచి మేనేజర్ రాజ్ కుమార్ కూడ పాల్గొన్నారు. జోనల్ మేనేజర్ సిహెచ్. వెంకట రమణారావు మాట్లాడుతూ...

ఇండియన్ బ్యాంక్ యమ్ యస్ యమ్ ఇ (సూక్ష్మ, లఘు మరియు మధ్య ఔత్సాహిక పారిశ్రామికవేత్తల) కార్యకలాపాల కొరకు వివిధ రకాల లోన్ ప్రొడక్ట్స్ కలిగి ఉన్నదని తెలియజేశారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకొని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

# మృతుల వివరాలు వెల్లడించాలి : చంద్రబాబు



అమరావతి: కరోనా ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. బాధిత కుటుంబాలను చూసినా సీఎం జగన్ చలించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే ఈ దుస్థితి వచ్చేది కాదని చెప్పారు. కరోనా బాధిత కుటుంబాలను ఆదుకోవడంతో పాటు పలు ఇతర డిమాండ్లతో తెదేపా చేపట్టిన 'సాధన దీక్ష' ముగింపు సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో కరోనా మృతుల వివరాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనాకు ప్రపంచమంతా భయపడితే జగన్ తేలిగ్గా తీసుకున్నారని ఆక్షేపించారు. వ్యాక్సిన్ రూపొందించిన భారత్ బయోటెక్‌కు కులం ఆపాదిస్తారా?అని మండిపడ్డారు.

"ప్రపంచం మొత్తాన్ని కరోనా భయభ్రాంతుల్ని చేసింది. బాధ్యత గల ప్రభుత్వం ప్రతిపక్షాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఆ సూచనలను సీఎం జగన్ పట్టించుకోలేదు. కరోనా వచ్చిన తొలిరోజుల్లోనే నేను సూచనలు చేస్తే అవహేళన చేశారు. పారాసిటమాల్ వేసుకుంటే సరిపోతుందని సీఎం చెప్పారు. కరోనా ఆంక్షలు సాకుగా చూపి తెదేపా నేతల్ని ఇబ్బంది పెట్టారు. కరోనా సమయంలో ఎంతోమంది బాధితులకు తెదేపా ధైర్యం చెప్పింది.

ఐదు కోట్ల మంది ఆరోగ్యంపై ఆలోచించాలని చెబితే మాపై తప్పుడు కేసులా? పది, ఇంటర్ విద్యార్థుల పరీక్షల పట్ల వితండవాదం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుకుందామని చూశారు. సుప్రీంకోర్టును కూడా తప్పుదోవ పట్టించాలనుకున్నారు. న్యాయస్థానం గట్టిగా హెచ్చరించడంతో తోక ముడిచారు. లేని 'దిశ' చట్టానికి యాప్, వాహనాలు, పోలీసుస్టేషన్లా? సీఎం ఇంటిపక్కన అత్యాచారం జరిగితే పట్టించుకోలేదు. తెదేపా చేపట్టిన 'సాధన దీక్ష' నుంచి దృష్టి మళ్లించేందుకే 'దిశ' కార్యక్రమం చేపట్టారు. కరోనా మరణాలపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోంది. కొవిడ్ మృతుల పేర్లు ప్రభుత్వం బయటపెట్టాలని సవాల్ చేస్తున్నా. మూడో దశ హెచ్చరికలున్నా ప్రభుత్వం ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదు. కరోనా తీవ్రతలోనూ మద్యం దుకాణాలు తెరిచి దుర్మార్గంగా వ్యవహరించారు. తప్పుడు కేసులతో పోలీసు వ్యవస్థ విశ్వాసం కోల్పోయింది. శ్మశానాల్లో రిజర్వేషన్లు, అంత్యక్రియల ధరలు పెంచారు. రైతులు, కార్మికులు పనిలేక పస్తులుంటున్నారు" అని చంద్రబాబు అన్నారు.

# చంద్రబాబు సాధన దీక్ష కు సంఘీభావం

### దీక్ష చేపట్టిన మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు




నర్సీపట్నం : సాధన దీక్షకు మద్దతు ఇద్దాం కరోనా బాధితుల డిమాండ్ సాధిద్దాం అంటున్న మాజీమంత్రి అయ్యన్న ఇతర రాష్ట్రాలు ఉపాధి కోల్పోయిన పేదల కోసం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ఆదుకోగా ఏపీలో ఎటువంటి ఆర్థిక ప్యాకేజ్ అమలు కావడంలేదన్నారు. డిమాండ్ల నెరవేర్చాలని అన్నారు.

1. కోవిడ్ కారణంగా పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కరువైంది. కాబట్టి ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలి. కరోనా వల్ల జీవనోపాధి కోల్పోయిన ప్రైవేటు ఉపాధ్యాయులు, భవన నిర్మాణ కార్మికులు, చిరువ్యాపారులు, వృత్తిదారులకు రూ.10 వేలు ఆర్థికసాయం చేయాలి.

2. చంద్రన్న బీమా కొనసాగి ఉంటే కొవిడ్లో మరణించిన ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల వచ్చి ఉండేవి. కనుక ప్రతి కోవిడ్ మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. 3. ఆక్సిజన్ మరణాలన్నిటికి ప్రభుత్వానిచే బాధ్యత కాబట్టి వారి కుటుంబాలకు రూ. 25లక్షల పరిహారం చెల్లించాలి.

4. కరోనా దెబ్బకు వ్యవసాయ రంగం కుదేల్కొంది. ఈ క్రమంలో రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బకాయిలను కూడా వెంటనే చెల్లించాలి. 5. కరోనా మృతుల దహన సంస్కారాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 15 వేల సాయం అందించాలి. 6. కేంద్రం జర్నలిస్టులను ఫ్రంటన్ వారియర్స్ గా గుర్తించి రూ. 50 లక్షల బీమా సౌకర్యం కల్పించింది. అదేవిధంగా ఏపీ జర్నలిస్టులను కరోనా వారియర్స్ బీమా సౌకర్యం కల్పించాలి. గా గుర్తించి వారికి 7 విధి నిర్వహణలో చనిపోయిన వైద్య, పారిశుద్ధ్య, పోలీస్, కరోనా ఫ్రంట్ లైన్ వారియర్స్ కుటుంబాలకు ఆలస్యం చేయకుండా రూ. 50 లక్షలు అందించాలి.. 8. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి కోవిడ్ తులతో పాటు పేదల ఆకలి తీర్చాలి.

9. కరోనా మందులు, ఆక్సిజన్ సరఫరా, ఆసుపత్రుల్లో బెడ్ల కేటాయింపుల్లో బ్లాక్ మార్కెట్ నిర్వహిస్తున్న వైసీపీ వారిపై చర్యలు తీసుకోవాలి.

10. ఆనందయ్య మందు తయారీకి అవసరమైన వస్తువులను ప్రభుత్వం అందించి.. మెడిసిన్ రాష్ట్రమంతా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

ఈ దీక్షలో నియోజకవర్గంలోని 4 మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవి సమయం

### భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మధ్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంక్కొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిషై;
ఆడే తోళ్లు బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిషై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

| మాసం : జ్యేష్ఠ; తిథి: షష్ఠి సా.4.50; పూర్వాభాద్ర పూర్తి (24-0); వ.ఉ.11.31ల 1.10 | బుధవారం 30-06-2021 |
|---|---|

**మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొం టారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ

# అయ్యప్ప చింతనతో... సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణవే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమిటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

### నిరుద్యోగులను మోసం చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై

# కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

### అరకు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సత్యానారాయణ తామర్ల..



పాడేరు : అధికారం కోసం పాదయాత్రలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. జి.వో.యం. యస్.నం.39 ని తక్షణమేరద్దుచేయాలి2,30,000 ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి.13000 పోలీసు పోస్ట్ లకు సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి.మెగా డియస్సీ ద్వారా వెంటనే టీచర్ పోస్టులను భర్తీ చేయాలి.ఆంధ్రప్రదేశ్ లో నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులు జగన్ రెడ్డి కాల రాస్తున్నారురాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులకు, టిఎన్ ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకుల ను ముందస్తు అరెస్టు లతో, అక్రమ అరెస్టు లతో పోలీసులు వేధింపు లకు గురి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యో గులకు 2,30, 000 ఉద్యోగాలు ఇస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారని పాడేరు పోలీసు స్టేషన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారిపై ఎపి టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తామర్ల సూర్య నారాయణ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో దుడ్డు వినోద్ కుమార్ కార్యదర్శి, త్రినాధ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, చప్పాలి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

### వై.యస్.ఆర్ జగనన్న కాలనీ లబ్ధిదారులు

# వెంటనే ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

### పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు




పరవాడ : మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలోవై.యస్.ఆర్ జగనన్న ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణ కార్యక్రమం మొదలు పెట్టాలని సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వార్డు మెంబర్ల, వాలంటీర్లు,ఇళ్ల పట్టాల లబ్ధిదారుల తో సమావేశం ఏర్పాటు చేసి ఇళ్ల నిర్మాణం కొరకు ఉన్న సమస్యలను లబ్ధిదారులును అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా మన గ్రామంలో సుమారు 268 మందికి ఇళ్ల పట్టాలు పొందారని ఈ యొక్క కాలనీలు భవిష్యత్లో గ్రామాలుగా తయారవుతాయని. నీరు సదుపాయం , సిసి రోడ్ల నిర్మాణం ప్రభుత్వం చేపడతుందని విజ్ఞప్తి చేశారు.పట్టా పొందిన వారు వెంటనే ఇళ్ల నిర్మాణం చేపడితే ఉచితంగా ఇసుక సబ్సిడీ తో సిమెంట్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని సిరపురపు అప్పల నాయుడు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో....

పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ మరియు పియమ్‌సి చైర్మన్ పైల హరీష్,ఉప సర్పంచ్ బండారు రామారావు,ఇంజనీంగ్ అసిస్టంట్ నర్సింహ, హౌసింగ్ వర్క్ ఇన్స్పక్టర్ పైల రమణబాబు, వార్డు సభ్యులు వర్రి లక్ష్మీ,పైల వెంకట్రావు,గండి ఈశ్వరరావు, సిరపురపు రాజేష్, వాలంటీర్లు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలే ఉద్యోగికి గుర్తింపు



అచ్యుతాపురం : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఏ ఉద్యోగికైనా గుర్తింపు ఉంటుందని ఎంపీ డీఓ కృష్ణ అన్నారు. చోడ పల్లి సచివాలయం కార్య దర్శిగా పనిచేసి పదవివిరమణ పొందిన ఆడారి సత్య నారా యణను ఘనంగా సత్కరిం చారు. మంగళవారం స్థానిక ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యదర్శి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో చోడపల్లి సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్, మొసయ్యపేట సర్పంచ్ పంచదార్ల పైడిరాజు, వడిశల శ్రీనివాసరావు, కొమ్మోజు ఈశ్వరరావు, విఆర్ఓ చిన అప్పారావు, జాతీయ అవార్డు గ్రహీత పిఎస్‌టి పట్నాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సాధన దీక్షకు మద్దతుగా

## *అనంతగిరి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తల సంఘీభావం*



అనంతగిరి : అనంతగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి ఆంధ్రప్రదేశ్ లో కరోనా బాధితులను ఆధుకొవడంలొ విఫ లమైన జగన్ గారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రోజు తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చే పట్టిన సాధన దీక్షకు మద్దతుగా అనంతగిరి మండల కమిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమని ఉద్దేశించి రాష్టంలో ఉన్న ప్రతి తెలరేషన్ కార్డు కుటుంబానికి 10వేలు ఆర్ధిక సహాయం చేస్తు కోవిడ్ తో మరణించిన కుటుంబాలకు 10లక్షలు ఇవ్వలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పెంచినటువంటి నిత్యావసర వస్తువులు,పన్నులు పెట్రలు డిజల్ తగ్గించాలని మరియు ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలండర్ పస లేదని యిప్పటికైన ప్రభుత్వం పునరాలోచన చెయలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు బుజ్జిబాబు ఉపాధ్యక్షుడు సమర్ధి దొన్ను ప్రధాన కార్యదర్శి ఆనంద్ జిల్లా కార్య వర్గ సభ్యులు జోగులు బొర్రా పంచాయతీ సర్పంచ్ అప్పారావు ఎన్ ఆర్, పురం సర్పంచ్ కాశీపట్నం సర్పంచ్ దేముడు పుస్పనంధమ్ ,కిల్లో క్రిష్ణ,రాజు గురుమూర్తి గుండన సుబ్రమణ్యం జానీ కొట్యాడ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకొన్న వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ



సబ్బవరం: మండల కేంద్రంలో వెలసిన దుర్గాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది మంగళవారం తెల్లవారుజాము నుండి భక్తులు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు జరిపారు వైసీపీ నాయకు రాలు బంతికోల పద్మ అమ్మవారి పండుగను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం అమ్మవారి గుడి దగ్గర భారీగా ప్రసాద వితరణ చేశారు.

10 కేజీల భూందిలాడు విరివిగా మజ్జిగ పేకట్లు భక్తులకు ఆమె స్వహస్తాలతో పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ నగర్,దుర్గా నగర్ వాసులు,మహిళలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం చేయాలి



పరవాడ : వైయస్ అర్ జగనన్న కాలనీ లబ్ధిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణం చేపట్టాలి అని వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ పైల శ్రీనువాసురావు తెలిపారు. మంగళవారము మండల అదికార్లు లబ్దిదార్లుతో తో స్ధానిక ఎమ్‌పిడిఒ కార్యా లయంలో సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, పరవాడసర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు హజరైన్నారు. అనంతరము పైల శ్రీనువాస్ మాట్లడుతూ మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలోవై.యస్.ఆర్ జగనన్న ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణ కార్యక్రమం మొదలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.మన గ్రామంలో సుమారు 268 మందికి ఇళ్ల పట్టాలు పొందారని ఈ యొక్క కాలనీలు భవిష్యత్లో గ్రామాలుగా తయారవుతాయని. నీరు సదుపాయం, సిసి రోడ్ల నిర్మాణం ప్రభుత్వం చేపడతుందని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు మాట్లడుతూ రాజకీయాలుకు అతీతింగా లబ్దిదారులు అందరికీ వైయస్ అర్ జగనన్న ఇళ్ళుపట్టాలు మంజూరు అయ్యాయి అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇళ్ళునిర్మించికోవాలి అని కోరారు. వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు మాట్లడుతూ నిరుపేదలు అందరికీ ఇండ్లు పట్టాలు పంపిణీ చేసి తండ్రికితగ్గ తనయుడుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారు అని అన్నారు. పట్టా పొందిన వారు వెంటనే ఇళ్ల నిర్మాణం చేపడితే ఉచితంగా ఇసుక సబ్సిడీ తో సిమెంట్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు, తహశీల్దార్ బివిరాణి,స్పెషల్ అఫీసర్ యతిరాజు,హౌసింగ్ ఎఇ రెడ్డి,ఎపిఒ సాయిరమేష్ , పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు,పరవాడ ఉపసర్పంచ్ బండారురామారావు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ మరియు పి యమ్ సి చైర్మన్ పైల హరీష్ ,హౌసింగ్ వర్క్ ఇన్స్పక్టర్ పైల రమణబాబు, వార్డు సభ్యులు పోతలఅప్పలనాయుడు, వర్రి లక్ష్మీ,పైల వెంకట్రావు,గండి ఈశ్వరరావు,సిరపురపు రాజేష్, వాలంటీర్లు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి 2వ వార్డు సంగివలస గ్రామం చేయూత లబ్ధిదారులతో సమావేశం



భీమునిపట్నం : జివియంసి 2వ వార్డు సంగివలస సచివాలయంలో రెండవ సంవత్సరం వై ఎస్ ఆర్ చేయూత పథకం.రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు ఆదేశాలతో 2వ వార్డు ఇంఛార్జి శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంగివలస గ్రామం చేయూత లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి వరుసగా రెండో ఏడాది వై ఎస్ ఆర్ చేయూత పథకం అమలు చేసి 23లక్షల 44వేల మంది 45 సం... దాటిన ప్రతీమైనారిటీ లకు సంబం ధించిన అక్కచెల్లమ్మలకు ఆర్థికంగా అండగా నిలబడిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. విశాఖ జిల్లాలో రాష్ట్ర మంత్రి అవంతిశ్రీనివాస్ ఇటువంటి కరోనా విపత్తు సమయంలో జిల్లాలో అనేక ప్రాంతాల్లో కోవిడ్ సెంటర్లను ఎర్పాటు చేసి, వాక్సినేషన్ కొరత లేకుండా చూసుకుంటూ, కరోనా నియంత్రణ చర్యల పై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ...

మరోవవైపు నియోజక వర్గం అభివృద్ధి చేస్తూ, నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకు శ్రమించే నాయకుడు అవంతి శ్రీనివాస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పీతల వెంకటప్పరావు, సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్ శిల్లా వంశీ రెడ్డి,చిల్ల సూర్యనారాయణ, నమ్మి లక్ష్మణ్, సచివాలయ సిబ్బంది మహేష్, వార్డు వాలంటీర్స్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 80 వేల ఎకరాల అటవీ భూములకు పట్టాల పంపిణీ చారిత్రాత్మకం

### పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి



పాడేరు : మహానేత డాక్టర్ వైఎస్ఆర్ ఆశయ సాధన లక్ష్యంగా పని చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల సాగులో ఉన్న అటవీ భూముల నేటికీ భూమి హక్కు పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోవడం చరిత్రలో నిలుస్తుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. పాడేరు మండలం పాత పాడేరు సచివాలయంలోని సోమవారం 45 మంది గిరిజన రైతులకు అటవీ భూముల హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. అరుదైన ఈ 45 మందికి విలువైన భూములకు పట్టాల పంపిణీ చేయడంతో వారంతా ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లా డుతూ గత టిడిపి పాలనలో అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు



చంద్రబాబు కుట్ర పన్నారని ఐదేళ్ళలో అనేక మంది గిరిజన రైతులు పట్టాల కోసం కాళ్లరిగేలా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏజెన్సీలోని 52 వేల మంది గిరిజన రైతులకు ఎనభై వేల ఎక రాల అటవీ భూములను పంపిణీ చేయ డం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నేడు పలుప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

### అర్ఇసియస్ ఎఇ శరగడం జగదీశ్వరావు



పరవాడ : జంగిల్ క్లీరెయిన్స్ పనులు నిమిత్తం నేడు ఉదయం 9గంటలు నుండి 2గంటలు వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుంది అని అనకాపల్లి ఎపిడిసియల్ డి2ఎఇ మరియు లంకెలపాలెం అర్ ఇసియస్ సెక్షన్ ఎఇ శరగడం జగదీశ్వరావు తెలిపారు. మంగళవారము అయన విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ పరిధిలో గల 33/11కెవి సబ్ స్టేషన్లో జంగిల్ క్లీరెయిన్స్ పనులు నిమిత్తము నేడు మంత్రిపాలెం, కన్నూరు. గొన్నవాని పాలెం, ఎడుమెట్ల మర్రిపాలెం, పెదముషిడివాడ, లంకెల పాలెం తథితర ప్రాంతాల్లో ఉదయం 9గంటలు నుండి మద్యహ్నాం 2గంటలు వరుకు విద్యుత్ కు అంతరాయం ఎర్పడుతుంది అని తెలిపారు.

కావున వినియోగదారులు అందరూ గమినించాలి అని లంకెలపాలెం అర్ ఇసియస్ సెక్షన్ ఎఇ శరగడం జగదీశ్వరావు తెలిపారు.

## అన్నను హతమార్చిన తమ్ముడు?



అరకులోయ : డుంబ్రిగూడ మండలంలోని పంచాయతీ పరిధిలోని కి వచ్చే భీముడు వలస గ్రామం లో దారుణం చోటు చేసుకుంది భూమి తగాదాల్లో సొంత అన్న నే తమ్ముడు హత మార్చాడని స్థానికులు చెబుతున్నారు గ్రామానికి చెందిన వాసుదేవ్ జగన్నాథం అనే ఇద్దరు అన్న దమ్ముల మధ్య గత కొద్ది రోజులుగా తగాదాలు జరుగుతున్నాయి. వాటాలపంపకంలో వివాదం చెలరేగింది దీంతో జగన్నాధం తన అన్నాను వాషుదేవ్ ను పీక పీకాకోసి చంప్పాడనీ స్థానికులు తెలిపారు. ఇంక పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## దిశాయాప్‌పై కలపాకలో అవగాహన



పరవాడ : పరవాడమండలం కలపాక గ్రామ సచివాలయం లో మహిళా పోలీసు, గొర్లె సుకన్య గ్రామములో గల సుమారు100 మంది యవతులకు దిశా యాప్ గురించి అవగాహన కల్పించారు, అనంతరము వారి, వారి సెల్ ఫోన్లలో సదరు యాప్ ను ఇన్ స్టాల్ చేసారు. ఈకార్యక్రమంలో గ్రామ యువత తథితర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జూలై 2021 ఇగ్నో అడ్మిషన్లు

***- జూలై 2021 విద్యా సంవత్సరానికి జోరుగా సాగుతున్న అడ్మిషన్లు***
***- గడువు తేదీ 15 జూలై 2021 - ఆన్ లైన్ విధానంలో అడ్మిషన్లు***
***- ఎస్సీ ఎస్టీలకు ఎంపిక చేసిన కోర్సులలో ఫీజు రాయితీ***

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2021 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. 2021-22 విద్యా సంవత్సరానికి గానూ అన్ని డిగ్రీ, పీజీ, సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా కోర్సులలో అడ్మిషన్లకు సంబంధించి విశ్వవిద్యాలయం ప్రకటన జారీ చేసింది. గడువు తేదీ జూలై 15 వ తేదీ వరకు ఉన్న ఈఅడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 5 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది. ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్సి., ఎస్.టి. విద్యార్థుల కోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

### భీమిలి పోలీస్ స్టేషన్ కొత్త సిఐ గా

## జి.వి.రమణ బాధ్యతలు స్వీకరణ



భీమునిపట్నం : భీమునిపట్నం పోలీస్ స్టేషన్ కొత్త సి.ఐ గా జి.వి రమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖ స్పెషల్ బ్రాంచ్ లో పని చేసి బదిలీ పై ఇక్కడ కు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్ రుషికొండ మెరైన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా ఆ స్థానంలో ఈయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి లో శాంతి భద్రతలను కాపాడుతానని చెప్పారు.

## పలు పంచాయతీల్లో కోవిడ్ వ్యాక్సినేషన్



వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలంలో పలు గ్రామ పంచాయతీలో మంగళవారం కోవిడ్ వ్యాక్సినేషన్ వేయడం జరిగింది. మండలంలోని విప్పలపాలెం, పుత్తడి గైరంపేట, గుండు పాల, మల్లంపేట, గొలుగొండ గ్రామ పంచాయతీలో వైద్యాధికారి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో కోవిడ్ రెండో డోస్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 7000 మంది వరకు వ్యాక్సిన్ వేసుకోవడం జరిగిందని, ఐదు సంవత్సరాలు లోపు చిన్న పిల్లల తల్లులకు కూడా వ్యాక్సిన్ వేయడం జరిగిందని తెలిపారు.

## తాగునీటి బోర్లకు మరమ్మత్తులు

మాకవరపాలెం : తాగునీటి బోర్లకు మరమ్మత్తులు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మండలంలోని జి.కోడూరులో ఉన్న రెండు బోర్లతో పాటు అంగన్వాడీ కేంద్రం వద్ద ఉన్న తాగునీటి పథకం మోటారు పని చేయకపోవడంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ అమ్మాజిలక్ష్మీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. మంచినీటి పథకానికి కొత్త మోటారును వేయడంతో తాగునీటి ఇబ్బందులు తీరాయని స్థానికులు తెలిపారు.

## జంగాలపల్లి సర్వే నెంబరు180లో ఆక్రమణపై చర్యలు

మాకవరపాలెం : మండలంలో జంగాలపల్లిలో సర్వే నెంబరు 180లో ఆక్రమణలు జరుగుతున్నాయని, ఈ భూమి సర్వే జరిపి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక వైసిపి నాయకులు అల్లు అప్పలనాయుడు తహశీల్దార్ రాణీఅమ్మాజికి వినతిపత్రం అంద జేశారు. ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఆలయ అభివృద్ధి కోసం కొంత స్థలాన్ని కేటా యించామని, ఆ స్థలం సమీపంలో ఆక్రమణలు జరుగుతున్నాయని...

వీటిపై విచారణ జరిపి ఆక్రమణలు లేకుండా చేయాలని వారు కోరారు.

## రాజేంద్రపాలెంలో దిశ యాప్ ప్రారంభం



దిశ యాప్ లాంఛింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం సచివాలయంలో మంగళవారం దిశ యాప్‌ను లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సింహాచలం మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఈ యాప్‌ను రూపొందించిందన్నారు. ఈ యాప్‌ను మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ సిరగం భవాని, వీఆర్వో సత్యనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధాలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు, డిజిటల్ అసిస్టెంట్ కుమార్, వాలంటీర్స్ భులక్ష్మి, రూప, రామలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

## హుకుంపేట మండలం గడుగుపల్లి లో దీక్ష చేస్తున్న మాజీమంత్రివర్యులు కిడారి శ్రావణ్‌కుమార్



పాడేరు : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దీక్షకు మద్దతుగా హుకుంపేట మండలం గడుగుపల్లి లో దీక్ష చేస్తున్న మాజీమంత్రి వర్యులు కిడారి శ్రావణ్ కుమార్ సాధన దీక్షలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనాతో మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలి. అలాగే ఆక్సిజన్ కొరతతో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలి. ప్రతి తెల్ల రేషన్‌కార్డు ఉన్న కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలి. గిరి జన ప్రాంతాల్లో కోవిడ్ తో మర ణించిన ఉపాధ్యా యులకు మరియు ఇతర శాఖల ఉద్యోగస్తులకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు మరియు 45 సంవత్సరాల నిండిన వారికి కోవిడ్ టీకా వేస్తున్నారు. 18 సంవత్సరాల నిండిన వారందరికీ టీకా వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కోవిడ్ ని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి గారు చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ జి సి సి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు. బాకూరు వెంకటరమణ. సర్పంచ్. జడ్పిటిసి అభ్యర్థి సాగర్ సుబ్బారావు. తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ తులసి రావు. అండిబా సర్పంచ్ సత్య నారాయణ. తెలుగుదేశం సెక్రెటరీ సూర్యకుమారి సర్పంచ్ పాండురంగ స్వామి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో దీక్షలో పాల్గొన్నారు.



**చొంపి పంచాయతీ చొంపి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.పాడేరు డి.ఎల్.పి.ఓ పి.ఎస్.కుమార్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చొరవ తీసుకుని సర్పంచ్ సుభద్ర ఆధ్వర్యంలో డ్రైనేజీలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ జల్లించారు.అదేవిధంగా గ్రామ పరిసరాల్లో ఉన్న తుప్పలను తొలగించారు.ఇందులో భాగంగా సర్పంచ్ సుభద్ర మాట్లాడుతూ కోవిడ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.మాస్కులు తప్పనిసరిగా ధరించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. ఇందులో వైసీపీ నాయకులు జీనబందు తదితరులు ఉన్నారు.**



## విస్తృతంగా వాహన తనిఖీలు

కొయ్యూరు : జులై 1వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర ఆధ్వర్యంలో చింతవానిపాలెం ఘాట్‌లో తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను ముమ్మరంగా చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి విడిచి పెడుతున్నారు. సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# కరోనా భాదితులను ఆదుకోవాలి

***- రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు డిమాండ్ -***



భీమునిపట్నం : కరోనా బాధితుల డిమాండ్ల సాధన అమలు కోసం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు సూచనల ప్రకారం మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో...

రాష్ట్ర కమిటీ కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో సాధన దీక్ష కార్యక్రమం చేపట్టారు.

భీమిలి నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంటా నూకరాజు మాట్లాడుతూ...

కరోనా విలయం కారణంగా అభాగ్యులుగా మారిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా పేద, ధనిక కుటుంబం అని తేడా లేకుండా విలయతాండవం చేస్తోందని ఆక్సిజన్ కొరత కారణంగా మరణించిన కరోనా బాధితులను గుర్తించి తక్షణమే ప్రతీ మరణానికి 25 లక్షలు రూపాయలు సాయం అందించాలని, కోవిడ్ కారణంగా మరణించిన సాధారణ మరణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రతీ తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి 10 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా కోవిడ్ కారణంగా సర్వం కోల్పోయిన ప్రయివేటు ఉపాధ్యాయులకు, భవన నిర్మాణ కార్మికులకు, చిరు వ్యాపారులకు 10వేల రూపాయలు ఆర్షిక సాయం అందించాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు. 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో పేదవాడి ఆకలితీర్చే అన్నా క్యా%శి%టీన్లు ఎంతో ప్రజాదరణ పొందాయని, కానీ నేడు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను అనాలోచితంగా మూసివేసి పేదవాడి పొట్టను కొట్టాయని అన్నారు. తక్షణమే పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను తెరవాలని డిమాండ్ చేశారు. మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు మాట్లాడుతూ... ప్రశ్నిస్తే వేధింపులు, డిమాండ్ చేస్తే అరెస్టులు తప్ప ఈ ముఖ్యమంత్రికి మరేమీ చేతకాదని అన్నారు. తెలుగు మహిళా రాష్ట్ర నాయకు రాలు గోడి అరుణ మాట్లాడుతూ కూల్చే, దోచే, దాచే సిద్ధాంతానికి వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ నియమావళిని అనుసరిస్తూ ముఖ్యమంత్రి పాలన సాగుతుందని విమర్శించారు. అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి వాడవాడలా బెల్టు షాపులను ఎక్కడా రాజీపడకుండా నిర్వహిస్తున్నారని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో భీమిలి మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, పద్మనాభం మాజీ జెడ్పిటిసి కె.దామోదరం, మాజీ వుడా డైరెక్టర్ గనిరెడ్డి సోమునాయుడు, నూకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కాసరపు నాగరాజు, 3వ వార్డు ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగీశ్వర రావు, కనకల అప్పలనాయుడు, వి.శివాజీ, పద్మనాభం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, ఆనందపురం అధ్యక్షులు బి.శ్రీనివాస్, సర్పంచ్ ఎల్.రమణ, 3వ వార్డు అధికార ప్రతినిధి కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, రాజగిరి రమణ, సంకురు భుక్త జోగారావు, వాసుపల్లి వంశీ, దాసరి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ







కంచరపాలెం : అక్షయ పాత్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 46 వార్డు వాసుదేవనగర్ లోని వార్డ్ సచివాలయము నందు వాలంటీర్స్, పారిశుధ్య కార్మికులకు మరియు సచివాలయం సిబ్బందికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ,అక్షయ పాత్ర ఫౌండేషన్ సభ్యులు శ్రీ యదురాజాదస సమక్షంలో 500 మందికి నిత్యావసర సరుకులు ( డ్రై రేషన్ కిట్స్ ) పంపిని చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ వారు విశాఖ మహానగరములో ప్రతి రోజు 7000 మందికి భోజనం పెకెట్స్ 25 ప్రదేశాలలో భోజనం కౌంటర్లు ప్రారంభించి పేద ప్రజల ఆకలి తీరుస్తున్నారని , భోజనం పాకెట్స్ మాత్రమే కాకుండా ఈ రోజు నుంచి 1000 రూపాయలు విలువ చేసిన 6000 నిత్యావసర పాకెట్స్ వితరణ చేయడం ఆ కార్యక్రమము మా చేతులు లతో ప్రారంభించడం నాకు ఏంతో ఆనందంగా కలిగించందని ఆన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ సేవా కార్యక్ర మాలకు మావంతు సహాయ సహకారములు అందించగలమని ఈ కార్యక్రమం ద్వారా తెలిపారు.

ఈ కార్యక్రమం లో జవీఎంసీ జోన్ 5 కమిషనర్ మల్లయ్య నాయుడు గారు, మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు, దూది నర్సింగరావు, బి. గోవింద్, సీతయ్య రెడ్డి, తారకేస్, చిన్న, మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పోరాటానికి మద్దతుగా

# తహశీల్ధార్ల ద్వారా రాష్ట్రపతికి లేఖ

### తహశీల్దారు కార్యాలయ పరిపాలనాధికారికి సిఐటియు, రైతు సంఘాల వినతిపత్రం

పెద్దాపురం : 3 వ్యవసాయ చట్టాలకు, విద్యుత్ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటం 7 నెలలు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా రైతుల పోరాటానికి మద్దతుగా తహశీల్దారు ద్వారా రాష్ట్రపతికి లేఖను పంపాలని సిఐటియు, రైతుసంఘం తహశీల్దారు కార్యాలయంలో లేఖను అందించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డి.క్రాంతికుమార్, రైతు సంఘం నాయకులు గెడ్డం రాము మాట్లాడుతూ భారత సమాజం రైతులను అన్నదాతలుగా భావిస్తుందని అన్నారు. గత 74 సం?లుగా కష్టపడి పనిచేశారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో 33 కోట్ల మందికి ఆహారం అందించారని, ఈ రోజున అదే భూ వైశాల్యం మీద 140 కోట్ల మంది భారతీయులకు అన్నం పెడుతున్నారని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాలు కుదేలు కాగా, వ్యవసాయంలో రికార్డు ఉత్పత్తి సాధించిందని అన్నారు. రైతుల ప్రాణాలను పణంగా పెట్టి ధాన్యాగారాలు పొంగి పొర్లలా చేశారని అయితే దేశానికి మేము అందించిన ఈ హృదయపూర్వక సర్వీసుకు బదులుగా భారతదేశ ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోద ముద్రతో మూడు రైతు వ్యతిరేక చట్టాలను రుద్దిందని అన్నారు. ఇవి మన వ్యవసాయరంగాన్ని, మన భవిష్యత్ తరాలను నాశనం చేస్తాయని తెలిపారు. మా చేతుల్లో నుంచి వ్యవసాయాన్ని గుంజుకొని బడా కార్పొరేట్ల చేతుల్లో పెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ల మీద కేంద్ర ప్రభుత్వానికి అధికారం లేనందున 3 కేంద్ర వ్యవసాయ చట్టాలు రాజ్యాంగ వ్యతిరేకంగా తీసుకువచ్చి రైతులపైన దాడి చేస్తుందని అన్నారు. ఈ చట్టాలు చేయటానికి ముందు రైతులతో సంప్రదింపులు, చర్చలు చేయలేదని, ఎవరూ అడగకుండానే, సరైన కారణం లేకుండానే ఇవి మారు వేషంలో ఆర్డినెన్స్ గా తేబడ్డాయని అన్నారు. ఈ బిల్లులను పార్లమెంట్ ప్రవేశపెట్టిన తరువాత మరింత అధ్యయనం కోసం, చర్చల కోసం కమిటీలకు పంపలేదని, ఈ బిల్లులపై రాజ్యసభలో ఓటింగ్ను అనుమతించలేదని అన్నారు.

రైతు చట్టాలను రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సిఐటియు మండల అద్యక్షులు గడిగట్ల సత్తిబాబు, బుడతా రవీంద్ర, చింతల సత్యనారాయణ, టి.గంగ, డి.కృష్ణ, వీరబద్రరావు, ఎస్.శ్రీను,ఎన్.సూరిబాబులు పాల్గొన్నారు. రాష్ట్రపతి కి పంపించాల్సిన లేఖను తహశీల్దారు కార్యాలయ పరిపాలనాధికారికి అందించారు.

## జులై 1న

# శ్రీశ్రీశ్రీకోదండరామస్వామి ఆలయ ప్రారంభోత్సవం



గొలుగొండ : గొలుగొండ మండలం జానకిరాంపురం గ్రామంలో జులై 1వ తేదీన శ్రీశ్రీశ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1వ తేదీ ఉదయం 9.28 గంటలకు హనుమాన్ లక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. అనంతరం కళాన్యాసం, పూర్ణాహుతి, బలిహరణ, గోదృష్టి కుంభదృష్టి దర్శనం, 11 గంటలకు శాంతి కళ్యాణం జరుగును. సాయంత్రం 7 గంటలకు అన్నమాచార్య గానామృతం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# అచ్యుతాపురం అభివృద్ధికి సర్పంచ్ కృషి



అచ్యుతాపురం : గ్రామ పంచాయితీ అభివృద్ధికి సర్పంచ్ కూండ్రపు విమల కుమారి వెంకునాయుడు కృషి చేస్తున్నారని బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి అన్నారు. అచ్యుతాపురం పంచాయితీలో చెత్తను తరలించడానికి, బ్రాండిక్స్ సహకారంతో చెత్తబండిని అందజేసి ఆయన మంగళవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల ఇన్సూరెన్స్ అందజేత



లక్ష రూపాయలను అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు పిఎసిఎస్ నందు కాకరపాడు ఆటో డ్రైవర్ రుత్తల మరిదేశ్వరరావు సొసైటీ నందు రూ.12 ఇన్యూరెన్స్ కట్టడం జరిగింది. ఇతను ఆటో యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది. అయితే లక్ష రూపాయలు ఇన్యూరెన్స్ వచ్చింది. ఈ రోజు వారి యొక్క కుమారుడు రుత్తల కిశోర్కు పిఎసిఎస్ చైర్మన్ అప్పన గజ్జయ్యదొర చేతుల మీదుగా బ్యాంక్ వద్ద అందించారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎల్కె.నాయుడు, సూపర్వైజర్ ఎ.అప్పారావు, సిఇఒ కె.సత్య నారాయణ అందజేశారు.

## ఆర్బికే నిర్మాణాలు

# వేగవంతం చేయాలి



గొలుగొండ : గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం గ్రామంలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం డిఈ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు వేగవంతం చేయాలని చెప్పారు.

జులై 8లోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామ్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసన్న, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతంలో కొత్తగా బి.పి.టి.కోర్సు

సాగర్నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఏర్పాటైన స్కూల్ ఆఫ్ ఫిజియో థెరపీలో ఈ ఏడాది 2021 విద్యా సంవత్సరం నుంచి కొత్తగా నాలుగేళ్ళ కాలవ్యవధి గల ఫిజియో థెరపీ కోర్సును ప్రారంభించినట్లు స్కూల్ డైరక్టర్ డాక్టర్ మాధురి కాశి తెలిపారు. ఇంటర్లో బయాలజీ, పిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ కోర్సుకు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ ఏడాది జాతీయ స్థాయిలో జరిగే నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు లేదా గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో లభించిన ర్యాంకుల ఆధారంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రతిభ కాలర్షిప్లను అందజేస్తామన్నారు. ప్రతిభ గల క్రీడా కారులు ధకఖాస్తు చేసుకుంటే వారికి స్పోర్ట్స్ కేటగిరిలో స్కాలర్ షిప్ లభిస్తుందన్నారు. కోర్సుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్సైట్ షష.ప్రఝుఎ.వఎబ ను పరిశీలించాల్సిందిగా డైరక్టర్ సూచించారు.

# కొండవాలు ప్రాంత ప్రజలు వ్యర్థాలను కాలువలలో వేయకండి



విశాఖపట్నం : కొండవాలు ప్రాంత ప్రజలు వ్యర్థాలను కాలువలలో వేయరాదని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. మంగళవారం ఆమె నాలుగవ జోన్ 36వ వార్డు రంగిరిజు వీధి, బాబా కొండ తదితర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ కొండ ఎగువ భాగంలో ఉన్న వారు కాలువలలో చెత్త వేయడం వలన దిగువ భాగంలో చెత్త పూడిక పోయి కాలువలు పొంగి మురుగు బయటకు వస్తుందని సూచించారు. కాలువలలో చెత్త తొలగించకపోవడంతో మురుగు నీరు సరిగా ప్రవహించలేదని దీనిని వెంటనే తొలగించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రైనేజిలో పూడిక పేరుకు పోయి యు.జి.డి. నాళాలు వద్ద మురుగు నీరు బయటకు వస్తుందని, నాళాలు లోని చెత్తను తొలగించి మురుగు నీరు సాఫీగా పోయే విధంగా చూడాలని, భూగర్భ డ్రైనేజి కనక్షన్ కొరకు తీసిన గోయ్యలు సరిగా పూడ్చక పోవడం వలన రాళ్ళు, మట్టి పైకి తేలి ప్రజలకు అసౌకర్యంగా ఉందని వెంటనే ఆ రోడ్డు బాగు చేయాలని సహాయక ఇంజినీరును ఆదేశించారు. కొండపైన ఉన్న సులాభ్ కాంప్లెక్స్ వినియోగంలో లేనందున దానిని కమ్యునిటీ హాలుగా మార్చాలని, పోలమాంబ గుడివద్ద నూతనంగా ఒక కమ్యునిటీ హాలు నిర్మించుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. రంగిరిజు వీధిలో మధ్యలో పెద్ద చెట్టు ఉండడంవలన పాములు అధికంగా వస్తున్నాయని, ఆ చెట్టును తొలగించాలని స్థానికలు తెలియపరచగా చెట్టు కొమ్మలను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వార్డులో చెత్త సేకరణకు సరిపడే పారిశుధ్య సిబ్బంది ఉన్నారని, ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరించాలని, తడి-పొడి మరియు ప్రమాధకరమైన చెత్తగా విభజించిన చెత్తను తీసుకోవాలని, చెత్త నిర్వహణ ప్రక్రియపై మహిళా సంఘాలు, వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ వార్డులో ఉన్న కొన్ని సమస్యలను మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకురాగా, వారు స్పందించి వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, నాలుగవ జోనల్ కమిషనర్ బి.వి.రమణ, పర్యవేక్షక ఇంజినీరు శివప్రసాద రాజు, కార్యనిర్వాహక ఇంజినీరు చిరంజీవి, శ్రీనివాస్, గణేష్ కుమార్, వెటర్నరి డాక్టరు కిషోర్, ఎసిపి అమ్మోజి, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు సత్యనారాయణ, సహాయక ఇంజినీరు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధ్యక్షతన మంగళవారం 'స్టేట్ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోర్డు' సమావేశం జరిగింది. పలు పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలకు బోర్డు ఆమోదం తెలిపింది. ఏర్పాటు కానున్న కంపెనీల్లో 75 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ఏర్పాటవుతున్న పరిశ్రమల వల్ల పర్యావరణ ప్రభావాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని సీఎం సూచించారు. జాగ్రత్తలు తీసుకుంటూ పారిశ్రామిక ప్రగతిలో ముందడుగు వేయాలన్నారు.

ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి, కార్మికశాఖ మంత్రి జి జయరాం, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, పలు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పలు ప్రతిపాదనలకు ఆమోదం

కడప సమీపంలో కొప్పర్తి వద్ద పిట్టి రెయిల్ ఇంజినీరింగ్ కాంపోనెంట్స్ లిమిటెడ్కు అంగీకారం ఎలక్ట్రికల్, లోకోమోటివ్, విద్యుత్తు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు ఇక్కడ తయారీ ఈ పరిశ్రమవల్ల ప్రత్యక్షంగా 2వేల మంది ఉద్యోగాలు మొత్తంగా రూ.401 కోట్ల పెట్టుబడి పెట్టనున్న కంపెనీ కడప సమీపంలోని కొప్పర్తి వద్ద నీల్కమల్ లిమిటెడ్కూ బోర్డు అంగీకారం. నీల్కమల్కు దేశవ్యాప్తంగా పలు పరిశ్రమలు. అన్నికంటే ఇక్కడ పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేయనున్న నీల్కమల్. రూ. 486 కోట్ల పెట్టుబడి పెట్టనున్న నీల్కమల్.








సురక్ష హాస్పిటల్స్ ఎండి, ఉత్తరాంధ్ర జనసేన పార్లమెంటరీ నెంబర్, విశాఖ నార్త్ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు జన్మదినోత్సవ వేడుకలు నగరంలో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బొడ్డేపల్లి యువసేన, బొగ్గు శ్రీను మిత్రమండలి సంయుక్తంగా ఈ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా జై భారత్ నగర్ లో కొలువై ఉన్న శ్రీ నూకంబిక అమ్మవారికి ఒక వెయ్యి 116 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజా సేవా కార్యక్రమంలో భాగంగా పేద కళాకారులకు, నగర బౌన్సర్ యూనియన్లకు, వికలాంగులకు, దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ వేడుకలకు జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను, జనసేన రాష్ట్ర నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన రాష్ట్ర కార్యదర్శి శివశంకర్, మెగా అభిమాన సంఘాల నాయకులు ఎల్లాజీ రావు, మెగా అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : కార్యనిర్వాహక రాజధానిగా మారబోతున్న విశాఖ నగరాన్ని ప్రణాళికాయుతంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, పేద ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఆయన, ఎం.పి. విజయసాయిరెడ్డితో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. విశాఖను మురికి వాడల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు, అదే క్రమంలో పేదలందరికీ స్వంత ఇల్లు చేకూర్చనున్నట్లు తెలిపారు. నెల రోజులలో నగరంలో గల మురికి వాడల పరిధి, అక్కడ నివశిస్తున్న ప్రజల వివరాలు అధికారులు సేకరిస్తారని, దాని ప్రకారం మెట్రో నగర స్వరూపంలో అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తామన్నారు. నగరాన్ని కాలుష్య రహిత నగరంగా, పూర్వపు ఉష్ట్రోగ్రతల మాదిరిగా ఆహ్లాదంగా వుండేందుకు హరిత విశాఖగా మార్చేందుకు లక్ష మొక్కలను నాటేందుకు సంకల్పించామన్నారు. నగరంలో గుర్తించిన ఖాళీ స్థలాల్లో పార్కులను, వాకింగ్ ట్రాక్ లను రూపొందించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటికే ఎన్.ఏ.డి. ఫ్లైవోవర్ పూర్తి కావస్తోందని, నగరం నుండి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రోడ్ కనెక్టివిటీ కల్పించేందుకు జాతీయ రహదారికి సమాంతరంగా విశాఖ- భీమిలి- భోగాపురం బీచ్ కారిడార్ రూపొందిస్తున్నట్టు చెప్పారు.

భూ ఆక్రమణలపై చర్యలు: ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, దానిని కాపాడడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. భూ ఆక్రమణలపై చర్యలు తప్పవని, ఎవరినీ ఉపేక్షించేది లేదని చెప్పారు. ఆక్రమణదారులపై కేసులు పెడతామన్నారు. అధికారులు అలసత్వం వహించినట్లైతే వారిపైనా క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం వున్న ఆక్రమణలను తొలగించడంతో పాటు ఇకపై ఆక్రమణలు జరుగకుండా చూస్తామన్నారు. సింహాచలం పంచగ్రామాల సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు వన్నామన్నారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి వున్నామని తెలిపారు. విజయనగరం, విశాఖపట్నం జాయింట్ కలెక్టర్లతో నిష్పక్షపాతంగా సర్వే చేయిస్తామన్నారు. వారు భూములను పరిశీలించి నివేదిక సమర్పిస్తారని చెప్పారు. రాజ్య సభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ దేవాలయ భూముల ఆక్రమణలు, బదిలీలు, అమ్మకాలపై ఎస్టేట్ అబాలిషన్ చట్టం, ల్యాండ్ సెటిల్ మెంట్ చట్టం, అనామలీస్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడం, ఆక్రమించడంలో కారకులైన వారిపైన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. సింహాచలం దేవస్థాన భూముల విషయంలో ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూముల సమస్యను కోర్టు ఆదేశాల మేరకు రెగ్యులర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విశాఖ నగర మేయరు జి.వి.హరి కుమారి, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్ నాథ్ పాల్గొన్నారు. అంతకు ముందు పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎం పి వి.విజయసాయిరెడ్డి కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు, జి.వి.ఎం సి కమీషనరు, జాయింట్ కలెక్టర్లు ఇతర రెవెన్యూ జి.వి.ఎం.సి. అధికారులతో విశాఖా నగర అభివృద్ధి, భూ సంబంధిత విషయాలను గురించి సమీక్షించారు.

### విజయసాయిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా

# మెగా రక్తదాన శిబిరం

- వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కే కే రాజు



అక్కయ్యపాలెం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విశాఖ నగర అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తూ, మా అందరికీ నిత్యం స్ఫూర్తిని నింపుతున్న రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయ సాయిరెడ్డి పుట్టినరోజు అయిన జూలై ఒకటవ తేదీన ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున నియోజకవర్గ పరిదిలో గల సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జు, వైస్సార్సీపీ అభిమానులు అందరూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఇసుకతోట శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమాంబ పూజ కార్యక్రమంలో వంశీకృష్ణ



మద్దిలపాలెం : వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఇసుకతోట గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గమాంబ పండుగ మహొత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంక్షేమం సంఘం తో పాటు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారి పూజ అనంతరం తీర్ధ ప్రసాధములు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లా త్రినాధ్, అప్పారావు, గోపి, నాయుడు, గణేష్, రాజు, అప్పారావు, వినోద్, కృష్ణంనాయుడు, శ్రీను పాల్గొన్నారు.

# ‘ఉక్కు’ సమ్మె విజయవంతం



విశాఖపట్నం: విశాఖ ఉక్కు కర్మాగారంలో కార్మికులు ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. వేతన ఒప్పందం అమలు చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ 14 యూనియన్లు సమ్మెలో పాల్గొన్నాయి. నాలుగున్నరేళ్ల నుంచి వేతన ఒప్పందం అమలు చేయలేదని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నట్టు యూనియన్ నేతలు తెలిపారు. సెయిల్, ఆర్ఐఎన్ఎల్, స్టీల్ మినిస్ట్రీతో చర్చలు సఫలం కాకపోవడంతో సమ్మె చేయాల్సి వచ్చిందన్నారు. “విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రజల ఆస్తి, ఉద్యమాలతో అమరవీరుల త్యాగంతో ఉద్భవించింది. అలాంటి స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మాలని చూడటం అన్యాయం. నవరత్న హోదా పొందిన స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల త్యాగం. ఆరునెలల నుంచి దీక్షలు చేస్తున్నా కేంద్రం దిగిరాలేదు. అందుకే సమ్మెకు దిగాం, ఇది హెచ్చరిక మాత్రమే.. ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్‌లో సమ్మె ఉద్ధృతం చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ కార్మికులకు అండగా ఉండి, సీఎం రెండు సార్లు కేంద్రానికి లేఖలు రాసినా స్పందించకపోవడం అన్యాయం. కార్మిక సమస్యలు, ప్రైవేటీకరణ విషయంలో కేంద్రం దిగొచ్చే వరకు ఆందోళన ఆగదు” అని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. ఇంటక్ మినహా అన్ని యూనియన్లు సమ్మెలో పాల్గొన్నాయని సీఐటీయూ నాయకులు అయోధ్యరామ్, ఏఐటీయూసీ నాయకులు డి.ఆదినారాయణ తెలిపారు.

## నవంబర్ 14న ప్రపంచకప్ ఫైనల్

### యూఏఈ, ఒమన్ వేదికలుగా ఐసీసీ ప్రకటన

దుబాయ్: ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ వేదికలు యూఏఈ, ఒమన్‌కు మారాయని ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 నుంచి నవంబర్ 14 వరకు మెగా టోర్నీ జరుగుతుందని వెల్లడించింది. కరోనా వైరస్ మహమ్మారి వల్ల భారత్ నుంచి వేదికలను తరలించాల్సి వచ్చిందని పేర్కొంది. ‘ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఆతిథ్యం భారత్‌కే చెందుతుంది. దుబాయ్, అబుదాబి, షార్జా, ఒమన్ క్రికెట్ అకాడమీ మైదానాల్లో అక్టోబర్ 17 నుంచి నవంబర్ 14 వరకు మ్యాచులు జరుగుతాయి’ అని ఐసీసీ తెలిపింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com